


## ఫైనల్‌కు చేరిన ఎపి ఫుట్బాల్ టీం

**- ప్రెసిడెంట్ ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ వెల్లడి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జైపూర్ రాజస్థాన్‌లో జరిగినఆల్ ఇండియా అండర్ 17ఛాంపియన్ షిప్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ టీం ఫైనల్‌కు చేరుకుందినీ ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ అన్నారు శుక్రవారం ఎంపీ కార్యాలయంలో విడుదల చేసిన ప్రకటనలో దేశంలో ఫుట్బాల్ టీం జాతీయస్థాయిలో ఫైనల్‌కి చేరుకోవడం తాను అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న సమయంలో ఈ ఖ్యాతిని సంపాదించినపట్ల టీం క్రీడాకారులను కోచులను ఎంపీ శ్రీధర్ అభినందించారు. జైపూర్‌లో 15న మధ్యాహ్నం 3న గోవాతో ఆంధ్రప్రదేశ్ టీం ఆడనుంది. యూపీజట్టుపై ఏపీ జట్టు2 గోల్స్ తేడాతో విజయం సాధించింది.నేషనల్ చేరిన ఏపీ జట్టును ఎంపీ కోటగిరి శ్రీధర్ అభినందించి విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

17

# సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం,14 అక్టోబర్ 2023



# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ


### సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కంట్రోల్ రూమ్



**ఏలూరు, మేజర్ న్యూస్:** ప్రస్తుత ఖరీఫ్‌లో ధాన్యం సేకరణలో ఎటువంటి సమస్యలు లేకుండా ఉండేందు కు జిల్లాలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయా లనీ జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ పు హాలులో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగాకలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్‌లో 5.77 లక్షల మెట్రిక్ ధాన్యం దిగుబడి అంచనా వేస్తున్నామని, అందుకు తగిన విధంగా ఎటువంటి సమస్యలు లేకుండా ధాన్యం సేకరణకు అధికారులందరూ పూర్తి సన్నద్ధతతో ఉండాలన్నారు. ధాన్యం పండించిన రైతు కు ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరణ చేయాలన్నారు. జిల్లాలో గత మూడు వ్యవసాయ సీజన్ల నుండి ఆన్లైన్ విధానం ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, గతంలో ఎదుర్కొన్న సమస్యలు మరల పునరావృతం కాకుండా ధాన్యం సేకరణలో ప్రధాన సమస్యలను ముందుగానే గుర్తించి వాటిని అధిగమించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ధాన్యం సేకరణలో వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరిం చేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయాలని, కంట్రోల్ రూమ్ కు వచ్చే ప్రతీ సమస్యకు వెంటనే పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కంట్రోల్ రూమ్ నెంబర్ ను జిల్లాలోని ప్రతీ రైతు భరోసా కేంద్రంలోనూ ప్రద ర్శించాలన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియ, తేమశాతం, నూకల శాతం కొలతల విధానాన్ని రైతు భరోసా కేంద్ర పరిధిలోని ప్రతీ రైతుకు తెలిసే విధంగా అవగా హనా కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు నుండి ధాన్యం సేకరించిన తరువాత ముఖ్యంగా సన్న,చిన్న కారు రైతుల రైస్ మిల్లర్ల నుండి రైతులకుఎటువంటి సమస్యలు రాకుండా కస్టోడియన్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గోనెసంచుల కొరత రాకుండా, ధాన్యం రవాణాకు వాహనాలు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ధాన్యం రవాణాకు 3 వేల వాహనాల వరకు అవసరం అవుతాయని అంచనా వేశామని, అందుకు తగిన విధంగా జి.పీ.ఎస్. ట్రాకింగ్ విధానం కలిగిన వాహనాలు సిద్ధం చేసేలా జిల్లాలోని లారీ ఓనర్స్ అసోసియేషన్స్ వారితో సమన్వయము చేసుకో వాలని ఉప రవాణా కమీషనర్‌ను కలెక్టర్ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ లో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ధాన్యం రవాణాకు లారీలతో పాటు, ఇరుకు రోడ్లు ఉన్న గ్రామాలలో వినియోగించేం దుకుగాను ట్రాక్టర్ లను కూడా సిద్ధం చేస్తున్నామన్నా రు. ధాన్యంలో తేమశాతం,నూకల శాతం కొలిచేందుకు సంబంధిత సిబ్బందికి శిక్షణ అందించడం జరిగిందన్నా రు. ధాన్యం సేకరణలో కస్టోడియన్ అధికారులు పాత్ర ప్రముఖమైనదని, వారి సేవలు సక్రమంగా వినియోగిం చుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ధాన్యం సేకరణకు వినియోగించే రవాణా వాహనాలకు తప్ప నిసరిగా జి,పీ.ఎస్. ట్రాకింగ్ విధానం కలిగిన వాహనాలను వినియోగిస్తున్నామన్నారు.

# ఈవీఎంల తనిఖీకి పటిష్ట ఏర్పాట్లు

**- అధికారులకు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశం**




**భీమవరం,మేజర్‌న్యూస్ :** ఈవీఎంలు, వివి ప్యాట్స్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి శుక్రవారం ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్సి)పై సన్నద్ధత, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు.స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ కాల్ నుండి విసిలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి,డిఆర్ఓ కె.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుండి నిర్వహించే ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్సి)లో ఎన్నికల కమిషన్ నియమనిబంధనలుతూచా తప్పకుండా పాటించాలన్నారు. ఎక్కడచిన్నతప్పు జరగడా నికి వీలు లేదన్నారు. భీమవరం ఈవీఎం గోడౌన్లలో నిర్వహించే ఫస్ట్‌లెవెల్ చెకింగ్ ప్రక్రియ కోసం అవసరమైన సీసీ కెమెరాలు, వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు కోసం సన్నద్ధత అత్యంత కీలకమన్నారు. ఇందుకోసం ఎలాంటి ఆటంకం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా, అవసరమైన లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్షులు నుంచి ఫోటోలతో ఆథరైజేషన్ లెటర్ తీసుకురావాలని, వారికి మాత్రమే ఫస్ట్ లెవెల్ చెకింగ్ కి ప్రవేశం ఉంటుందని, ఈ విషయం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు తెలియజేయాలన్నారు. ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు త్వరగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, జిల్లా వనరుల శాఖ అధికారి పి. సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఎలక్షన్స్ డిప్యూటీ తహశీల్దారు యం సన్యాసి రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష





**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందేలా ఆధునిక పరికరాలతో నిపుణులైన వైద్య సిబ్బందితో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రజలందరికీ ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నాట్లు స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. శుక్రవారం మండలంలోని దొరసానిపాడు గ్రామంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు.అనంతరం జగనన్న సురక్ష కిట్లను అందించారు. ఈ క్రమంలో రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్ కార్యదర్శి చెలికాని రాజబాబు, జడ్పిటిసి సభ్యులు చిగురుపల్లి సామ్యూల్, సొసైటీ చైర్మన్ గుర్రాలు లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ సిద్ధిరాజు, డీజే రాజు, షేక్ అనసరి భాష, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఏ.ఎస్.ఎన్.ఎం డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి డిగ్రీ కళాశాల నందు ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకొల్లు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకునే ఉన్నతమైన ఉద్యోగాల్లో స్థిరపడాలని, ఏ విధమైన రాగింగులు లేకుండా భవిష్యత్తుకు మంచి పునాది విద్యార్థి దశనని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి.రాజ రాజేశ్వరి జిల్లా కార్యదర్శి కొండేటి రవి , నిమ్మ కాయల రామకృష్ణ , శ్రీనాథ్ ,,కొమ్ముల మురళీ కృష్ణ ,కారుమురి రామలింగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## చీపుర్లతో రోడ్లు ఊడుస్తూ టిడిపి నిరసన



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ వద్ద 31వ రోజు నిరాహార దీక్షాశిబిరంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రోడ్లు శుభ్రం చేస్తూ, స్వచ్ఛందంగా దీక్షలో పాల్గొన్న పాలకొల్లు నియోజకవర్గ సర్పంచ్ లు , ఎంపీటీసీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు ఆరోగ్యాన్ని జైల్లో క్షీణింపచేసేందుకు జగన్ కుట్ర పన్నుతున్నాడు అనే వయసు రీత్యా, ఆరోగ్య రీత్యా, చర్మ సంబంధ రీత్యా తీసుకోవల్సిన జాగ్రత్తలు, సదుపాయాలు ఉద్దేశపూర్వకంగా జైలులో అందనివ్వడం లేదు, అధిక ఉష్ణోగ్రత, వాతావరణంలోని తేమ శాతం వంటి వాటితో డిప్రెషన్ కు గురై 5 కేజీల బరువు తగ్గడం ప్రమాదకరం.మరో 2 కేజీలు తగ్గితే కిడ్నీలకు ప్రమాదకరం.చంద్రబాబుకు జైలులో నీటి ట్యాంకులు శుభ్రం చేయకుండా, శరీరానికి పడని బోర్ వాటర్ ఇస్తూ, నాసిరకం నీటి కూలర్ పెట్టి, దోమల నుండి రక్షణ లేకుండా చేసి జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నాడు.చంద్రబాబు ప్రాణానికి ప్రమాదం ఏర్పడితే జగన్ లక్ష రెట్లు మూల్యం చెల్లించుకోవల్సివస్తుంది, ఎమ్మెల్యే హెచ్చరించారు.

# మత్స్య రైతుల సంక్షేమానికి కృషి

**- జిల్లా మత్స్యశాఖ అధికారి జి.వి.వి.సత్యనారాయణ**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ మత్స్య శాఖ ద్వారా వివిధ పథకాల ద్వారా రైతులకు అన్నిరకములుగా చేదోడుగా నిలుస్తోందనీ జిల్లా మత్స్యశాఖ అధికారి జి.వి.వి.సత్యనారాయణ తెలిపారు.రైతులకు సాగులో ఎటువంటి సమస్యలు ఎదుర్కున్న,వ్యాధులు పరీక్షలు గాని, నీటి పరీక్షలు గాని, మట్టి పరీక్షలు, ఫీడ్ పరీక్షలు గాని కైకలూరు నందు ఉన్న గవర్నమెంట్ రేఫెరల్ ఆక్వా ల్యాబ్ ద్వారా అన్నీ రకముల పరీక్షలు చేయబడు చున్నవన్నారు. గ్రామస్తాయిలో విలేజ్ ఫిష్ రీష్ అసిస్టెంట్ ద్వారా మత్స్య సాగుబడులు సదస్సు ఏర్పాటు చేసి అశ్వాసాగుకు సంబందించి నాణ్యమైన యాజమాన్య పద్ధతులు ద్వారా రైతులకు సాగుపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఆర్థికంగా కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం క్రింద తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పించడం జరుగుతుందన్నారు. రైతులకు రొయ్యల ధరలు హెచ్చు తగ్గులు నివారించడా నికి నిర్దిష్టమైన ధరలు ఫిక్స్ చేయడం జరిగిందన్నారు. 10 ఏకరాల కంటే తక్కువ వున్న రైతులకు విద్యుత్ సబ్సిడీ ఇవ్వడం జరుగు తుందన్నారు. తద్వారా రైతులకు అన్ని విధములుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మత్స్య శాఖ, నిరంతరాయం గా కృషి చేస్తూ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.

# విద్యార్థులందరికి ఉచితంగా కంటి పరీక్షలు

**ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి**



**మొగల్తూరు, మేజర్ న్యూస్ :**స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరమును రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు .వైద్యపరీక్షల కొరకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరిస్తూ ఆరోగ్య సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ సాయంత్రం వరకు ఉండి డాక్టర్లతో పరీక్షలు చేయించుకుని మీకు అవసరమైన మందులను ఉచితంగా పొందవచ్చునని ఆయన అన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందిస్తామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశంలో ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఐసిడిఎస్ శాఖ ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్ ను ఆయన పరిశీలించి తిను బండారులను రుచి చూశారు. పుట్టే పిల్లలు ఆరోగ్యవంతులగా ఉండి జ్ఞానంతో పెరగాలని బాలింతలకు గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ కేంద్రంలో ద్వారా 9, రకముల సరుకులతో జగనన్న పౌష్టికాహారం పంపిణీ చేస్తుందన్నారు. వైద్యం కోసం పేదవాళ్లు అప్పులు పాలు కాకూడదని ఆరోగ్యశ్రీలో 3,200, రోగములకు ఉచితంగా వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తుందని ఆయన చెప్పారు.ముందుగా మొగల్తూరు,భవాని కాలనీలో రూ:20.8 లక్షలతో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ ను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లు కైలా సుబ్బారావు,కె,సీతామాలక్ష్మిసర్పంచ్ పడవల కుమారి, సత్యనారాయణ, కర్రీ ఏసు, పాల రాంబాబు, మోటుపల్లి రాం భాస్కర్ రావు, కుక్కల కృష్ణమోహన్, బోనం నరసింహారావు, బర్రి వెంకన్న, రేవు రాంబాబు, తన్నేడి గిరి, అంకన్న భాష,ఎంపీడీవో బాబ్జి రాజు, సచివాలయంసిబ్బంది,ఆశావర్కర్లు,వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు.

# సిఎం శంకుస్థాపన చేసిన ఒక్క పని కూడా పూర్తి చేయలేదు..జనసేన నాయకర్



**నరసాపురం,మేజర్‌న్యూస్ :**నరసాపురంలోముఖ్యమంత్రితో శంకుస్థాపన చేయించిన ఒక్క పని కూడా ఇప్పటివరకు పూర్తి చేయలేదని జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మిడి నాయకర్ విమర్శించారు. శుక్రవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మీద చెయ్యాలి అనుకుంటే రాజకీయ విమర్శలు చెయ్యండి అంతే కానీ వ్యక్తిగత విమర్శ చెయ్యడం సరి కాదు అన్నారు. ఆయన నిజాయితీకి రాజకీయంగా ఎదురుకునే సామర్థ్యం లేక వ్యక్తిగతంగా జగన్ రెడ్డి విమర్శలు చేస్తున్నారు అని మండి పడ్డారు. కాపులకు, బీసీలకు, ఎస్ సి లకు ఏం లబ్ధి చేకూరే పనులు చేశారని ప్రశ్నించారు. యువతకు ఉపాధి కల్పించే పని ఒక్కటైన చేశారు అని ప్రశ్నించారు. వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చాం అని గొప్పలు చెప్పుకుంటున్నారు. అవి వాళ్ళ కార్యకర్తలకు తప్ప వేరే ఎవరికైనా ఇచ్చారా అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, వాతాడి కనకరాజు, గుబ్బల మార్రాజు, నిప్పులేటి తారకరామారావు, పోలిశెట్టి నళిని, వలవల సావిత్రి, పిప్పళ్ళ సుప్రజ, తోట నాని, గ్రంధి నాని, ఇంటి మురళి, కుసుమ కిరణ్, గన్నాబత్తుల దుర్గాప్రసాద్, దేశినీడి గంగాధర్, కాసాని అశోక్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మద్దతుగా రిక్షా తొక్కిన నాయుడు




**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఆందోళన కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. కాగా శుక్రవారం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు నిరసన దీక్షలో పాల్గొన్నారు. ఆయనతోపాటు కాపు సామాజిక వర్గానికి చెందిన అనేకమంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయుడు రిక్షా తొక్కి నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబుపై అక్రమంగా పెట్టిన కేసులు నుండి త్వరలోనే బయటపడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాల్లో పలువురు దేశం అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకి అధునాతన వైద్యం అందించాలి



**కైకలూరు, మేజర్ న్యూస్:** ప్రజా క్షేత్రం నుంచి చంద్రబాబు నాయుడుని దూరం చేసేందుకు జగన్ కుట్ర రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంగ్రాజ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, తక్షణమే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి అధునాతన వైద్యం అందించాలి అన్నారు. ప్రజా నాయకుడు చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి, 34 రోజులుగా జైలుకే పరిమితం చేసిన జగన్ రెడ్డి అక్కడ కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా ఇబ్బంది పాలు చేయడం దుర్మార్గపూరిత చర్య.. క్రమశిక్షణతో కూడిన ఆహారపు అలవాట్లు కలిగిన చంద్రబాబుని ఆరోగ్యపరంగా దెబ్బ కొట్టి ఈ ప్రజా క్షేత్రంలోనికి రానివ్వకుండా ఉండేందుకు జగన్మోహన్ రెడ్డి కుట్ర చేస్తున్నాడు అని ఆరోపించారు. చంద్రబాబు గొంతెమ్మ కోర్కెలు ఏమి కోరడం లేదు. దీర్ఘకాలికంగా ఆయనకున్న శర్మ సంబంధిత సమస్య కారణంగా వేడి నీళ్లు అందించమని కోరారు. కానీ వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకుండా? పైపెచ్చు జైల్లో విలాసాలు కావాలా అంటూ చంద్రబాబుపై వైసీపీ నేతలు హవాకులు చేవాకులు చేశారంటూ ప్రశ్నించారు. తక్షణమే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్పించి ఆయన కోలుకునే వరకు ఆసుపత్రిలో ఉంచాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బల్ల రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు కోనపతి వెంకటేశ్వరరావు, బూత్ కన్వీనర్ తిరుమల శెట్టి ఈశ్వరరావు, పరసా రాముడు, గోపాలకృష్ణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయాలలో ఆవరణలో భద్రతా ఏర్పాట్లు



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** శ్రీవారి ఆలయ భద్రతలో భాగంగా రాత్రి వేళల్లో ముందు సూట్ రోడ్లలోని టోల్గేట్లను ఈనెల 15 నుంచి మూసివేయాలని ఆలయ అధికారులు నిర్ణయించారు. దొరసాని పడవ వద్ద, నిత్యాన్నదాన భవన సమీపంలోని టోల్గేట్లను రాత్రి పది గంటల నుంచి ఉదయం 4 గంటల వరకు మూసివేసి, కేసుఖండాన శాల వద్ద ఉన్న ప్రధాన టోల్గేట్ మీదగా మాత్రమే కొండపైకి భక్తులు వాహనాలను అనుమతించనున్నారు భక్తులు ఈ విషయాన్ని గమనించగలరు.

## నేడు, రేపు జరిగే ఎస్ఐ ఫైనల్ పరీక్షల కేంద్రాల తనిఖీ



**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఏలూరు రేంజ్ పరిధిలో ఈనెల 14, 15వ తేదీలలో శని, ఆది వారాలలో జరుగు సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగల ఫైనల్ పరీక్షల కేంద్రాలను తనిఖీలు నిర్వహించిన ఏలూరు రేంజ్ డిఐజి జి.వి.జి అశోక్ కుమార్, ఏలూరు పట్టణంలో ఏర్పాటు చేయబడిన పరీక్షా కేంద్రాలు సి ఆర్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ, సి ఆర్ ఆర్ పాలిటెక్నిక్ కాలేజీ ,సి ఆర్ ఆర్ మహిళా కళాశాల, సి ఆర్ ఆర్, అటానమస్ డిగ్రీ కాలేజీ సెంట్ దేరిస్స్ కళాశాల నందు ఏర్పాటు చేయబడిన పరీక్షా కేంద్రాలను పరిశీలన చేశారు. ఏలూరు డిఐజి తో పాటుగా ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా, అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీధర్, ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ ఎం జె వి భాస్కరరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు ఏలూరు డిఎస్పి శ్రీనివాసులు ఇన్స్పెక్టర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టం రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలి

**– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన పిలుపు**



**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఉపాధిహామీ చట్టాన్ని కాపాడుకోవాలి – పని దినాలు, వేతనాలు పెంచుకోవాలి – పట్టణ ప్రాంతాల్లో కూడా అమలు చేయాలి" అనే డిమాండ్తో సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు ఏలూరులోని కాశీ విశ్వేశ్వర కళ్యాణ మండపంలో జరిగే రాష్ట్ర సదస్సులో ఉపాధిహామీ కూలీలు, వ్యవసాయ కార్మికులు, పేదలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం పిలుపునిచ్చారు. స్థానిక పవరుపేటలో గల సిపిఎం జిల్లా కార్యాలయంలో గురువారం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సమావేశానికి ఆ పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.కిషోర్ అధ్యక్షత వహించారు.

# వెంకటేశ్వర జ్యువెలర్స్ శేషావతారం భార్య రాధిక మృతి



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** మార్టేరు వెంకటేశ్వర జ్యూయలర్స్ నార్కేడిమిల్లి సతీష్ తల్లి నార్కేడిమిల్లి రాధిక (66) శుక్రవారం తెల్లవారుజామున హఠాన్మ రణం చెందారు ఈమె భర్త విశ్రాంత ఇంజనీర్ నార్కేడి మిల్లి శేషవతారం కన్నీటిపర్యతం అయ్యారు. ఈమె ప్రముఖ బంగారం షాప్ నూలి పోలేశ్వరావు కుమార్తె, ఈమెకు నలుగురు కుమారులు ఈమె నేత్రాలు నిడదవోలు ఐ హాస్పిటల్‌కు నేత్ర దానం చేశారు, ఈమెకు నివాళులు తెలియజేస్తూ మార్టేరులో పలువురు షాపులు స్వచ్ఛందంగా మూసివేశారు.

# జగనన్నకు చెబుదాం అర్జీలకు శాశ్వత పరిష్కారం

**– అధికారులకు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశం**



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** పెనుమంట్ర మండలం బ్రాహ్మణ చెరువు యంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పెనుమంట్ర మండల పరిధిలో ఉన్న గ్రామ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, ఇంచార్చి ఆర్డీవో, జిల్లా రెవిన్యూ అధికారి కె. కృష్ణవేణి, డిఎల్డివో కెసిహెచ్ అప్పారావు జిల్లా పంచాయతీ అధికారి జివికె మల్లిఖార్జున రావు లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి మాట్లాడుతూ సాధారణంగా ప్రతి సోమవారం జిల్లా ప్రధాన కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం స్పందన కార్యక్రమం నిర్వహించు కోవడం జరుగుచున్నదన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గల ప్రతి మండలాన్ని కవరు చేసే విధంగా నెగ్గిపూడి గ్రామ పంచాయతీ వనంపల్లి నివాసి కొప్పిశెట్టి వెంకటేశ్వర రావు. మాకు రహదారి సరిగ్గా లేదు. చాలా ఇంబ్బందులు పడుచున్నాము. పరిష్కారం చూపండి. బ్రాహ్మణ చెరువు గ్రామ నివాసి. ప్రసాదం రామకృష్ణ డ్రైనేజీ మీద బల్లలు గాని కాంక్రీటు ప్లేట్లు గాని వేయించండి. వృద్ధులకు చిన్న పిల్లలకు చాలా ఇబ్బందిగా ఉంది. కొయ్యేటి పాడు గ్రామ నివాసి. ముప్పిడి ప్రసన్న కుమారి. పది మంది ఇళ్ల స్థలాలు మంజూరు అయ్యాయి. స్వంత ఖర్చుతో బేస్మెంటు, స్లాబ్లు వేసుకున్నాము. మాకు లోన్ మంజూరు చేసి ఇల్లు నిర్మాణం పూర్తి అగుటకు సహకారం అందించగలరని కోరియున్నారు. పోలమూరు గ్రామ నివాసి. ఇంజే ఇశ్రాయేలు, ఇంజే నాగేశ్వరరావు. సెప్టెంబరు 10 వ తేదీన మా ఇల్లు కాలిపోయింది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పారు. అప్పటికే కొంత నష్టం జరిగింది ప్రభుత్వం నుండి ఈ రోజు వరకు సాయం అందలేదు మాకు సాయం అందించ వలసిందిగా కోరియున్నారు. పెనుమంట్ర గ్రామనివాసి. చింతావెంకట పద్మ, కేతా మంగ. 20 వ వార్డులో నివాసం ఉంటున్నాము. మంచినీటి పైపులైను చెడిపోయింది త్రాగునీటి సరిగ్గా రాదు. పురుగులు వస్తున్నాయి. మాకు అంటురోగాలు చర్మ వ్యాధులు వస్తున్నాయి విచారణ చేసి పరిష్కారం చూపాలి. ఈ కార్యక్రమంలో ఇంచార్చి ఆర్డీవో, జిల్లా రెవిన్యూ అధికారి కె కృష్ణ వేణి, తదితరులుపాల్గొన్నారు.

# శివరావుపేటలో సిసి రోడ్డు నిర్మాణం పట్ల హర్షం



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** మార్టేరు శివరావుపేటలో ఏసురత్నం అనే వ్యక్తి ఇంటి వద్ద సిసి రోడ్డు ను నిర్మించారు. ఈ రోడ్డులో నివాసం ఉండే ప్రజలు ఎన్నో ఏళ్లగా కన్న కలలు నిజమయ్యాయి అని సంతోషం వ్యక్తం చేశారు. ఎందరో నాయకుల వద్దకు వెళ్లి అడిగిన చివరకు ఆచంట నియోజకవర్గశాసన సభ సభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు సౌజన్యంతో పెనుమంట్ర మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కర్రి వాసురెడ్డి, మార్టేరు 1 ఎంపీటీసీ గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి, మార్టేరు 2 ఎంపీటీసీ కర్రీ అనురాధ జోగి రెడ్డి, ఎంపీటీసీ నిధులతో వారి ప్రత్యేక కృషితో నిర్మిస్తున్నటువంటి సిసి రోడ్డును కర్రి అనురాధ జోగి రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. అక్కడి పరిసర ప్రాంతాల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞత పూర్వకంగా అభినందనలు తెలిపారు.

# నందపురంలో 'బాబుతో నేను'



**బుట్టాయిగూడెం మేజర్ న్యూస్ :** బుట్టాయగూడెం మండలం నందపురం గ్రామంలో బాబుతో నేను కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బొరగం శ్రీనివాస్ పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్టు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, జైల్ లో కనీసం సౌకర్యాలు కల్పించడంలో ఈ ప్రభుత్వం విఫలం అయిందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సున్నం. నాగేశ్వరావు, మనెల్లి. బాలు, మడకం. రామకృష్ణ, బిర్రం. నాగభూషణం,మనోజ్, సరియం. జయరాజు, సాయి, తుర్రం. శ్రీను,బాడీసా. ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా రాజనాల



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా రాజనాల రామ్మోహనరావు నియమితుల య్యారు. తనను నియమించినందుకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కి ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి, యువనేత రాహుల్ గాంధీకి, పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకి ఓప్రకటనలో రాజనాల కృతజ్ఞతలు తెలియజేశారు.

## దివ్యాంగురాలకు రూ.5 వేలు వితరణ



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక 11వ వార్డ్‌కి చెందిన గిరి జాల కామాక్షమ్మ మానసిక దివ్యంగురాలు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలే నందున ఆమె మందుల ఖర్చుల కోసం రూ 5 వేలు ఆర్థిక సహాయం న్యాయ వాది వైఎస్ఆర్సీపీ మహిళా నాయకురాలు కర్రా జయ సరిత శుక్రవారం అందజేశారు. ఈ కార్య క్రమంలో ప్రెసిడెంట్ కోట రత్నం రాజు, మాజీ కౌన్సిలర్ బత్తుల మేరీ నిర్మలా కుమారి, దేవి, పిట్ట ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గొరగనమూడిలో ఎన్.ఎస్.ఎస్.సేవా శిబిరం




**పాలకోడేరు మేజర్ న్యూస్:** భీమవరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ పెన్నాడ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా స్వచ్ఛత నడక కార్యక్రమం గొరగనమూడి గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం పెన్నాడ బైట్ కాలేజీ నుండి నడక కార్యక్రమం పిపి రోడ్ కెనరా బ్యాంకు వరకు వరకు సుమారు రెండు కిలోమీటర్లు నడక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పిఓ ఏ బి ఎస్ ఆర్ మనోహర్ మాట్లాడుతూ నడకనేది జీవితంలో ఒక భాగం కావాలని తద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పర్తి సురేష్, డీన్ డాక్టర్ కురెళ్ళ భాస్కర రావు, జీ మహేష్, పి ఎస్ డి అన్వేష్ బైట్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## త్రిభుజ విద్యార్థులను ప్రశంసించిన ప్రధాని



**నూజివీడు, మేజర్ న్యూస్ :** నూజివీడు పట్టణంలో గత సంవత్సరంలో పరీక్ష మీద చర్చ అనే కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రితో ఆన్లైన్ ద్వారా పాల్గొని వారి అమూల్యమైన సలహాలు ఇచ్చినందుకు ప్రధానమంత్రి నుండి ప్రశంసా పత్రాలు పొందిన త్రివిధ పాఠశాల పదవ తరగతి విద్యార్థులు నేరెళ్ల నాద ప్రియ ,అక్కినేని. లాస్య శ్రీ ,అవల రెడ్డి పవన్ కుమార్. వారిని త్రివిధ స్కూల్ ప్రిన్సిపాల్ సబ్బినేని శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయులు తోటి విద్యార్థిని,విద్యార్థులు అభినందించారు.

## ఎఫ్‌పిఓ బోర్డు డైరెక్టర్లకు శిక్షణా కార్యక్రమం




**ఆగిరిపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి వైస్సార్ క్రాంతిపదం కార్యాలయంలో శుక్రవారం రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్ పి ఓ) బోర్డు ఆఫ్ డైరెక్టర్ లకు శిక్షణా కార్యక్రమాని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలోఎఫ్‌పిఓ బోర్డు అఫ్ డైరెక్టర్ ల విధులు, బాధ్యతల గురించి, రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఉద్దేశ్యం లక్ష్యం గురించి, ఎఫ్‌పిఓ ద్వారా చేపట్టే కార్యక్రమాలు గురించి, ఎఫ్ పి ఓ ద్వారా పొందే లాభాలు గురించి,అలాగే ఎఫ్‌బిఓ అందించే సేవలు అయిన ఆర్థిక పరమైన సేవలు, ఇన్సూరెన్స్ సేవలు, మార్కెటింగ్ సేవలు, మెరుగైన యాజమాన్య పద్ధతులు, గొర్రెలు మేకల యాజమాన్య సేవలు, వివిధ ప్రభుత్వరంగ సంస్థలతో అనుసంధానంగా ఎఫ్ పి ఓ సంస్థ ఉండాలని ఏపిఎం బొలగాని రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆగిరిపల్లి మండల వ్యవసాయాధికారి(ఏవో ) పలగాని చెన్నారావు మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ఈ క్రాప్ చేయడం జరుగుతుందని, రైతులు అందరూ ఈ క్రాప్ చేసుకునేలా చూడాలని, అలాగేప్రభుత్వంఅందించే పథకాలను అందించేటప్పుడు ఎఫ్‌పిఓ సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఏ వో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ వో టెక్నికల్ నూజివీడు సూరిబాబు ,ఎఫ్‌పిఓ అధ్యక్షురాలు పి .హిమాజా గ,ఎఫ్ పిఓ, సీసీ లక్ష్మీ, సీసీ లు వెంకటరత్నం, భాగ్యలక్ష్మి, అరుణకుమారి, ఏన్ పీఎం ఎంఏ టీ సువర్ణ,రజిత,ఎఫ్‌పిఓబోర్డు అఫ్ డైరెక్టర్ లు తదితరులుపాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షను వినియోగించుకోవాలి



**పాలకోడేరు మేజర్ న్యూస్:** పేదవాళ్ళు వైద్యంకోసం అప్పులపాలయ్యే పరిస్థితి రాకూడదని ఉచితంగా ఆరోగ్యసేవలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని ఉండి వైసిపి ఇంచార్జి డీసీసీబీ చైర్మన్ పివిఎల్ నరసింహరాజు అన్నారు. విస్సాకోడేరు పరిధిలో సచివాలయం 2 లో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ నందు జగన్ అన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకుని పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ముఖ్యంగా షుగర్ బిపి పట్ల అశ్రద్ధగా ఉండకుండా ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు చేసుకుని మందులు వాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. కుటుంబంలో ప్రతి ఒక్కరు కూడా జగన్ అన్న ఆరోగ్య సురక్ష శిభిరంలో బిపి షుగర్ కంటి పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు వాడాలని సూచించారు ఆరోగ్య ఆంధ్ర రాష్ట్రంగా చూడాలన్నదే జగన్ అన్న ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపిభూపతిరాజు సత్యనారాయణరాజు (చంటిరాజు) సర్పంచ్ బొల్లా శ్రీనివాస్ మహిళా వైసిపి నాయకురాలు కటికి శ్రీదేవి స్వర్ణలత మేడం సొసైటీ బ్యాంకు అధ్యకక్షులు గెద్దం జోషి ఎంపిటిసి బొల్లం గాంధీ ఉప సర్పంచ్ కందుల నాగరాజు ఉండి ఏ ఎమ్ సి ఉపాధ్యక్షులు నరేంద్ర వర్మ దుండి అశోక్ బాబు పెనుమచ్చ శ్రీనివాసరాజు మంత్రాజు బాబు గొరగనమూడి సర్పంచ్ గొట్టుముక్కల శివాజీరాజా చెల్లబోయిన పాపారావు పాలా రాధాకృష్ణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నడిచే ఆసుపత్రులుగా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

**– డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ**



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** అందరూ ఆరోగ్యంగా ఉండాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో నడిచే ఆసుపత్రులు (హాస్పిటల్ ఆన్ వీల్స్)గా నిర్వహిస్తున్నామని స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం వెంకటరామన్న గూడెం పీహెచ్ సి ఆవరణలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. దీనికి రాజమండ్రి జిఎస్ఎల్ ఆసుపత్రికి చెందిన రెండు మొబైల్ మెడికల్ ఎక్విప్మెంట్ యూనిట్లను (రెండు బస్సులు) రప్పించారు. వీటిలో అవసరమైన అత్యంత ఖరీదైన వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మంత్రి కొట్టు ప్రత్యేక చొరవ తీసుకుని జిఎస్ఎల్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు తో మాట్లాడి నియోజకవర్గ ప్రజల కోసం ప్రత్యేకించి ఈ ఏర్పాటు చేశారు. వెంకట్రామన్నగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాడేపల్లిగూడెం మండలానికి చెందిన 16 గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు ఈ శిబిరానికి హాజరై ఉచితంగా వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు గ్రామ సర్పంచ్ పోలిమోను నాగ అంజుష శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొట్టు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని మహా సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోలిమోను నాగ అంజుష, యూత్ లీడర్ కొట్టు విశాల్, తాడేపల్లిగూడెం జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, ఎంపీపీ శేషులత, విజయవాడ కనకదుర్గమ్మ గుడి ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు చెన్నా జనార్ధన్ రావు, మండల జెసిఎస్ కన్వీనర్ ముప్పిడి సంపత్ కుమార్, కొమ్ముగూడెం సొసైటీడైరెక్టర్ పత్స అంజిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమ శకం





**– 113వ రోజు గడప గడపకులో ఆళ్లనాని**

**ఏలూరు, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సీపీ నాలుగున్నర ఏళ్ళ పాలనలో రాష్ట్రంలోని ప్రతి గడపలోనూ అర్హతల ప్రకారం సంక్షేమ ఫలాలు లభించాయని మాజీ ఉపముఖ్యమంత్రి, వైఎస్ఆర్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే ఆళ్ల నాని పేర్కొన్నారు. స్థానిక తంగెళ్లమూడి 49వ డివిజన్ మూడవ సచివాలయ పరిధిలో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో సంక్షేమ శకం మొదలైందని, వివక్షకు తావులేకుండా పారదర్శకంగా అర్హులందరికీ నేరుగా లబ్ధిని అందిస్తున్నామని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఎలా కత్తిరించాలా అనే ఆలోచనతో పరిపాలన చేయగా నేడు వైసీపీ ప్రభుత్వం అర్హులను వెతికి మరీ లబ్ధి చేకూర్చుతోందన్నారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఒకవేళ అన్ని అర్హతలు ఉండి ఏదైనా కారణాల చేత పథకాలు అందని వారికి సంబంధిత సమస్యలు సరిచేసి పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్థానికులు ప్రస్తావించిన పలు సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. తొలుత స్థానిక కూడలిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఆళ్ల నాని , ఇతర నేతలు పుష్ప మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరకొండ శ్రీనివాసరావు, మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, మార్కెట్ యార్డు చైర్మన్ నెరుసు చిరంజీవులు, కో ఆప్షన్ సభ్యులు జాన్ గురునాథ్, డిప్యూటీ మేయర్ లు ఎన్ సుదీర్ బాబు, గుడిదేసి శ్రీనివాస రావు, వైసీపీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, మంచెం మైబాబు, పలువురు కార్పొరేటర్లు, కమిషనర్ వెంకటకృష్ణ, తహసిల్దార్ సోమశేఖర రావు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి పేదవానికి రక్ష : ఎమ్మెల్యే డిఎన్ఆర్



**కైకలూరు మేజర్ న్యూస్:** జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి పేదవానికి ఆరోగ్య రక్షగా ఉపయోగపడుతుందని, ఆరోగ్య సమస్యలున్నవారు అనుభవజ్ఞులైన వైద్యులే ఆరోగ్య పరీక్షలు చేయించుకుని వారి సూచన ప్రకారం మందులు వాడాలని సూచించి అన్ని విధాలా పేదవారిని ఆదుకుంటున్న జగనన్నకి మీ తరుపున, నా తరుపున వైయస్ఆర్ కుటుంబ సభ్యులు తరుపున ధన్యవాదములు మరియు కృతజ్ఞతలు తెలిపిన శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. కలిదిండి మండలం చిన తాడినాడ గ్రామ సచివాలయ పరిధిలోని సచివాలయం వద్ద జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా పాల్గొని. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేసిన కౌంటర్ లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీ కూసంపూడి కనక దుర్గారాణి, ఏఎంసి ఉపాధ్యక్షులు పాము రవికుమార్, సర్పంచ్ గండికోట ఏసుబాబు, డాక్టర్: జాన్ విక్టర్ బాబు , పామర్తి సత్యనారాయణ, పిఏసిఎస్ అధ్యక్షులు సాగి చిన్నబ్బాయి రాజు, ఉప సర్పంచ్ యాళ్ల స్టీవెన్ సన్, గాదిరాజు కిట్టు,ఎమ్మార్వో, ఎంపీడీవో, ఏలూరు వైద్యులు, పీహెచ్సి వైద్య సిబ్బంది, కైకలూరు సిహెచ్సి వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళ చట్టాల పై అవగాహన : సీఐ రఘు



**కైకలూరు, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి డిఎస్పీ ఇ .శ్రీనివాసులు యొక్క ఆదేశాలపై కైకలూరు ఇన్స్పెక్టర్ ఆకుల రఘు ఈ రోజు విద్యాంజలి జూనియర్ డిగ్రీ కాలేజ్ సందర్శించినారు. విద్యార్థినిలతో ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినిలకు కల్పిస్తున్న భద్రతాపరమైన అంశాలలో తీసుకుంటున్న చర్యలను గురించి ప్రతి ఒక్క విద్యార్థినిని అడిగి తెలుసుకున్నారు. చదువు లలో మంచి మార్కులు వచ్చేలా కష్ట పడి చదువుకోవాలి అని, ప్రతి ఒక్కరూ తల్లి తండ్రులు ఆశయాలకు అనుగుణంగా విద్యాభ్యాసం కొనసాగించాలని, విద్యార్థినులు అందరూ స్నేహపూరిత మైనటు వంటి వాతావంణంలో స్కూల్ నందు ఒకరిని ఒకరు అర్థం చేసుకుంటూ విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని తెలియ చేసినారు. అలాగే మహిళా చట్టాలపై అవగాహనను కనిపిస్తూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అంశాలను గురించి సైబర్ నేరాలు మరియు సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా జరుగుతున్న అనర్థాలను గురించి ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించి, ఆపద సమయాలలో ఏదైనా ఆపద సంభవించిన యెడల వెంటనే ఈ ఫోన్ నెంబర్, డయల్ 100, 112 నెంబర్‌లకు సమాచారం అందించాలన్నారు. కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ ఆకుల రఘు, విద్యాంజలి కరస్పాండెంట్ జలీల్, ప్రధాన ఉపాధ్యాయులుఉపాధ్యాయులు విద్యార్థులు కైకలూరు టౌన్ ఎస్ఐ ప్రతాప రెడ్డి, మహిళా పోలీసులు అష, మాధురిలు పాల్గొన్నారు.